

**ధర్మసాగర్ ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి ) :**
ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో ధర్మసాగర్ సెయింట్ అంతోని దేవాలయం విచారణ గురువు ఫాదర్ జోజి బాబు మాట్లాడుతూ, ఈరోజు యావత్ ప్రపంచమంతా గుడ్ ఫ్రైడే పవిత్ర శుక్రవారము కొనియాడు చున్నారు.
ధర్మసాగర్ బస్టాండ్ నుండి ధర్మసాగర్ చెరువు సహాయం మాత కొండ వరకు యేసు పొందిన శ్రమలను, సిలువ పాటులను 14 స్థలాలను స్మరిస్తూ, పాటలు పాడుతూ, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సిల్వ మార్గంలో పాల్గొని సహాయం మాత కొండ వద్దకు చేరుకోవడం జరిగింది. దేవునికి దూరమై పోతున్న మానవాళిని రక్షించడానికి, ప్రజల పాపాలను పరిహరించడానికి, ఈ లోకంలో తగ్గి నటువంటి ప్రేమను, శాంతిని, రక్షణను, నెలకొల్పడానికి ఆయన ఈ లోకం కి వచ్చాడని , సర్వ మానవాళి కోసం ఈ లోకంలో శ్రమలు అనుభవించిన మరణించాడని, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంతులు కమలాకర్, సంఘ పెద్దలు, ప్రజలు భక్తులు, ఈ గ్రామం చుట్టుపక్కల ఉన్న ప్రజలు, పాల్గొన్నారు.

## గాలి కుంటూ వ్యాధి రాకుండా టీకాలను వేయించాలి



**పశు వైద్య అధికారి డాక్టర్ కే.రాజు**

**పర్వతగిరి ఏప్రిల్ 3 ( వుదయం ప్రతినిధి ) :**
పర్వతగిరి మండలం రావూరు గ్రామ పంచాయతీ పరిధిలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ కే రాజు శుక్రవారం గ్రామ సర్పంచ్ గుగులోతు భద్రమ్మ ఆధ్వర్యంలో పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ కే రాజు మాట్లాడుతూ పశువులన్నిటికీ కూడా గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను వేయించుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నటువంటి గాలికుంటు టీకాలను సద్వినియోగపరుచుకోవాలని రైతు సోదరులను కోరారు. కార్యక్రమంలో మొత్తం 89 పశువులకి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ దోమ్మటి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ కొమ్ము రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆబర్ల రవి, మాజీ వార్డ్ మెంబర్ గొలుసుల నాగరాజు, గోపాల మిత్రులు వెంకన్న, లక్ష్మణ్, ఉపేందర్ మరియు కుమార్ అలాగే పాడి రైతులు పాల్గొన్నారు.

## మృతుని చిత్రపటానికి పూలమాలు మాజీ ఎంపీపీ వేములపల్లి



**ఖానాపురం, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి):**
మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పగడాల రామ్ నర్సింహారెడ్డి ఇటీవలె అనారోగ్యంతో మృతిచెందగా మృతిని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, సర్పంచుల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, ఉప సర్పంచ్ సింగ్ సుధాకర్, నాయకులు కాస ప్రవీణ్ కుమార్, ఎస్.కె మౌలానా,
నేలమారి నాగరాజు, పసునూరి రమేష్, చెడిపాక శ్రీను, బానోత్ నాగేష్, ఎస్.కె అల్లావుద్దీన్, మల్యాల భరత్ కుమార్, బెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ మొగుళ్లపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్ చెల్లెలి వివాహానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు బండారి శివాని - అశోక్ యాదవ్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా సింగరేణి కార్మిక విభాగం అధ్యక్షులు అనంతుల సంపత్ బొట్టు, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గండు కరుణాకర్, జిల్లా నాయకులు వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

### చిన్నపెల్లి ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి, ఏప్రిల్ 3 ( వుదయం ప్రతినిధి ) :**
పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం ఉదయం పర్వతగిరి గ్రామ పంచాయతీ మాజీ ఎలక్ట్రీషియన్ గా సేవలందించిన కి.శే.చిన్నపెల్లి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని శుక్రవారం వారి స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగడ సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించినారు.ఈ పరామర్శల్లో మాజీ మంత్రి గారితో యం. మనోజ్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు,వార్డు సభ్యురాలు చిన్నపెల్లి విజయ,మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, చింతపట్ల సునీల్ రావు, మండల,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## డైరెక్టర్ అశోక్ కు ఘన సన్మానం



**మహాదేవపూర్ ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి):**
కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం డైరెక్టర్ గా నియమితులైన దొడ్ల అశోక్ కు ఘనంగా సన్మానించారు మహదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లతో పాటు గ్రామ నాయకులతో కలిసి కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా నియమితులైన అశోక్ కు ఘనంగా సన్మానించారు
సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐటీ బారి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర టీపీసిసి కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆశీస్సులతో కుదురుపల్లి గ్రామానికి చెందిన దొడ్ల అశోక్ కు కాళేశ్వరం దేవస్థానంలో డైరెక్టర్ పదవి వరించిందని అన్నారు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా దేవాలయం డైరెక్టర్గా నియమితులైన అశోక్ ఆర్ఎంపీ పి.ఎం.పి వైద్య సేవలను ప్రజలకు అందించేవారని అదే కాక రాజకీయంగా మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించే వారిని ఆయన అందించిన సేవలకు ఫలితంగా కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో స్వామివారికి సేవలందించే భాగ్యం కలిగిందని అన్నారు ఈ సందర్భంగా అశోకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆమురాజి యశోద,పాలకవర్గ సభ్యులు సోయం శశికాంత్, మారవేని మౌనిక, తలారి సమ్మయ్య, మాదరి మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట సమ్మయ్య, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ భరోసా



**చిదం హాసిని కుటుంబానికి బియ్యం, సామాగ్రి అందజేత**

**కొత్తగూడ, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి ):**
కొత్తగూడ మండలం లోని దుర్గారం గ్రామంలో విషాదం నెలకొన్న వేళ, బాధితులకు బిఆర్ఎస్ పార్టీ భరోసానిచ్చింది.గ్రామానికి చెందిన చిదం రమేష్ ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె చిదం హాసిని ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు.
నిరుపేద స్థితిలో ఉండి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు స్పందించారు. హాసిని దశదిన కర్మల నిర్వహణ కోసం కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తూ 50 కేజీల బియ్యం, భోజనానికి అవసరమైన గ్లాసులు మరియు ప్లేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాగంటి స్వరూప అశోక్, జల్లి మురళి, నరెడ్ల విజయ్, అర్వపల్లి మహేష్, కున్సోత్ యాకూబ్, మాజీ వార్డ్ మెంబర్ పత్తిపాక వెంకన్న చారి, వన ప్రేమి పుల్సం సాంబయ్య, బోడ దేవ్ సింగ్, గండేల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కార్యకర్తలను, పేద ప్రజలను ఆదుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, హాసిని మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

## నీళ్ల ట్యాంకును అక్రమంగా తీసుకెళ్లలేదు



**మహాదేవపూర్ ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి):**
మహాదేవపూర్ బృహత్ పల్లె ప్రగతి వనంలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన నీళ్ల ట్యాంకును ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమంగా ట్యాంకును తీసుకెళ్లారని వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ తాను అక్రమంగా తీసుకెళ్లలేదని వివరిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక శుక్రవారం గ్రామ కార్యదర్శి కల్పనకు వినతి పత్రాన్ని అందించారు.
నీళ్ల ట్యాంకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటైనట్లు ఇక్కడ ఏలాంటి రికార్డు లేదని నీటి సౌకర్యానికి ఓ ప్రైవేటు వ్యక్తి ఏర్పరిచినట్లు, ఆ ప్రైవేటు వ్యక్తిని అడిగి అవసర నిమిత్తం తీసుకెళ్లినట్లు, గత సర్పంచ్ సమక్షంలో ట్యాంకు సంబంధించిన డబ్బులు చెల్లించి తీసుకెళ్లినట్లు విన్నతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు

# యేసు సిలువ యాత్ర



**పరకాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి ):**
పరకాల పట్టణంలో కారుణ్య యేసు క్యాథలిక్ ప్రార్థన మందిరం ఫాదర్ రెవరెండ్. బాలరాజుఆధ్వర్యంలో "గుడ్ ఫ్రైడే" ను పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ప్రధాన వీదులగుండా యేసు సిలువ యాత్ర కార్యక్రమలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రదర్శించడం జరిగింది. పట్టణ ప్రజలు సిలువ యాత్ర కార్యక్రమముం శ్రద్ధతో తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సిస్టర్ మెరీన్, బొచ్చు జాన్సన్, బొచ్చు చంద్రశేఖర్, బొచ్చు కిషన్, అరికెళ్ల దశరథం, బండారి జయపాల్, నాగేల్లి సుగుణ, రోషయ్య, యువతి, యువకులు,సంఘస్తులు, పట్టణ ప్రజలు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ ల పంపిణీలో అవకతవకలు



**బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజాహర్.**

**ఖానాపురం, ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి):**
కుట్టు మిషన్ల పంపిణీలొ భారీ అవకతవకులు జరిగినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అజాహర్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో పేద మైనారిటీ మహిళలు దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లను సంబంధిత అధికారులచే ఎంక్వయిరీ చేయించి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే క్రమంలో ఎలక్షన్ కోడ్ రావడంతో పంపిణీ చేయలేదని తెలుపుతూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే కుట్టుమిషన్లను మంజూరు చేసినట్లు తెలుపుతూ, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇవ్వకుండా పార్టీకి అనుకులంగా ఉన్నవారికె కుట్టుమిషన్ ఇవ్వడం దారుణమని తెలుపుతూ, తక్షణమే గత ప్రభుత్వ హయాంలో ఎంపికైన లబ్ధిదారులందరికీ కుట్టు మిషన్లను అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



**వరంగల్ క్రైం, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) :**
69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహనకృష్ణరాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి.ఆర్.ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కాన్స్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించి శుక్రవారం రాత్రి నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.

## సీపీఐ నేత నారాయణకు టూరిజం ఉద్యోగుల సన్మానం



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) : సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ ను తెలంగాణ టూరిజం కాంట్రాక్టు ఉద్యోగులు సన్మానించారు. శుక్రవారం హనుమకొండలోని హరిత హోటల్ కు విచ్చేసిన నారాయణను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, టూరిజం కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, హనుమకొండ హరిత హోటల్ మేనేజర్ అశోక్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**మహాదేవపూర్ ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి):**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగ్గ సమాచారం మేరకు మహాదేవపూర్, అంబటిపల్లి గ్రామాలలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం అందడంతో అక్రమంగా ఇసుక ను రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ల డ్రైవర్ లైనా కుదురుపల్లి గ్రామానికి చెందిన గోగుల మల్లికార్జున్, కిష్టారావుపేట గ్రామానికి చెందిన బీసులో లక్ష్మీనారాయ ల ఇసుక ట్రాక్టర్లను ఆపి పత్రాలను పరిశీలించడానికి ప్రయత్నించగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ కి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పట్టించుకోని అధికారులు

### ప్రభుత్వ కార్యాలయంలో 'పగలే వెలుగులు'..

### పరకాల తాసిల్దార్

### ఆపీసులో'యాం విద్యుత్ దుబారాపై ఆగ్రహం





**పరకాల, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి):**
ఒకవైపు విద్యుత్ పొదుపు చేయాలని ప్రభుత్వం ప్రచారాలు నిర్వహిస్తుంటే, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల్లోనే విద్యుత్ వృధా యథేచ్ఛగా కొనసాగుతోంది. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని తాసిల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇందుకు వేదికగా మారింది.
నిర్లక్ష్యం నీడన.. వెలుగుతున్న దీపాలు : గత రెండు రోజులుగా గురు శుక్రవారాలు ఈ కార్యాలయంలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. కార్యాలయ పనివేళలు ముగిసిన తర్వాత కూడా లైట్లు ఆర్పే బాధ్యతను ఎవరూ తీసుకోకపోవడం గమనార్హం. అధికారులు ఉన్నా లేకున్నా, సూర్యరశ్మి పుష్కలంగా ఉన్నా సరే.. లోపల లైట్లు వెలుగుతూనే ఉండటం అధికారుల పర్యవేక్షణా లోపానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.
ప్రజాధనం వృధాపై
తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ బకాయిలతో సతమతమవుతున్న తరుణంలో, బాధ్యతాయుతమైన ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై పరకాల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తపరుస్తున్నారు. "సామాన్యుడు ఇంట్లో ఒక బల్బు ఎక్కువున్నా బిల్లు భారం పడుతుందని భయపడతాడు. కానీ, వేల రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రభుత్వ కార్యాలయాల్లో పగలు కూడా లైట్లు వెలుగుతున్నా అడిగే నాథుడే లేడు" అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల స్పందన ఏది?**
కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యమే దీనికి కారణమా? లేక ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ దుబారాను అరికట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



**రాయపర్తి(వుదయం ప్రతినిధి):**
: తొర్రూరు బాల వికాస సెంటర్ లోని సన్నూరు గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికుల కోసం దాహార్తిని తీర్చేటందుకు చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఎంతోమంది ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడుతుందని వేసవికాలం మూడు నెలలు చలివేంద్రం నడిచేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసామని అన్నారు ఈ సందర్భంగా బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాల వికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ, కోఆర్డినేటర్ ఇన్ సరిత ఉపసర్పంచ్ చీకటి కరుణాకర్ వార్డ్ మెంబర్ మనిషా గ్రామ పెద్దలు కారోబార్ బాలవికాస మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**నవవధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం**

**పరకాల, ఏప్రిల్ 03 (వుదయం ప్రతినిధి) :**
పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి సోదరుడు కట్కూరి ఆదిరెడ్డి పుత్రిక వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై నవవధూవరులను ఆశీర్వదించారు.
ఈ వివాహ వేడుకలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు పోరండ్ల సంతోష్, పసుల రమేష్, దాసరి బిక్షపతి, కొత్తపెల్లి రవీందర్, దావు పరమేశ్,
బొచ్చు మోహన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వివాహ వేడుకలో సందడి చేశారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, బంధుమిత్రులు హాజరయ్యారు.

## చల్లా దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**ప్రత్యేక పూజలు చేసిన గంట కళావతి.**

**పరకాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి):**
పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని దంపతులు ఇరువురికి శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ 12వ వార్డు కాంటెస్టెంట్ కౌన్సిలర్ గంట కళావతి ఆధ్వర్యంలో మహిళా నాయకులు పాల్గొని అర్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ..చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు ఇలాగే మరెన్నో పెళ్లిరోజు వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు గుడెలి రజిత, బండి శ్రావణి, ఎండి షాహిన్, అంబీరు ఉమా, జరీనా, వడ్డేపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ పర్మిట్ రూంలో వసతుల కరువు



**శాయంపేట 03 (వుదయం ప్రతినిధి):**
శాయంపేట మండల పరిధిలోని కళ్యాణి వైన్ షాప్ లో మద్యం ప్రియుల కోసం ఏర్పాటు చేసిన పర్మిట్ రూమ్ పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని పరకాల ఎక్సైజ్శాఖ వారి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన పర్మిట్ రూములలో ఫ్యాన్లు కుర్చీలు టాయిలెట్స్ సీసీటీవీ పర్యవేక్షణ లాంటి ఎలాంటి వసతులు లేకుండా అపరిశుభ్రంగా ఇష్టానుసారంగానిర్వహిస్తున్నారని విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులు సమీక్షించి సదరు వైన్ షాప్ యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని శాయంపేట పెద్ద కోడెపాక జోగంపల్లె పత్తిపాక గ్రామాలకు చెందిన వారు కోరారు.

## మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి వుదయం ప్రతినిధి:**
మండలం సన్నూర్ గ్రామానికి చెందిన నమోజు రాజు ఇటీవల ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగావారిని పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5000 రూపాయలు 'ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీజిల్లానాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు పుల్ల ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

